క్లుప్తంగా

కార్మికులకు ఘన సన్మానం

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని ఓసీ–4లో పని చేసి పదవీ విరమణ పొందుతున్న ఎస్‌వీఎస్‌ఎన్ వర్మ, పైల రామకృష్ణలను, ఓసీ–2లో ట్రిప్ కౌంటర్‌లో పని చేసి పదవి విరమణ పొందుతున్న ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వెలగపల్లి జాన్, ఫిట్టర్ బైరి శ్రీనివాస్‌లను ఆయా విభాగాల అధికారులు, సహోద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, బంధువులు గురువారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలతో సత్కరించారు. ఎస్‌వీఎస్‌ఎన్ వర్మ, పైల రామకృష్ణ పదవీ విరమణ కార్యమం పీవీకాలనీలో కమ్యూనిటిహాల్‌లో జరిగగా.. విప్ రేగా కాంతారావు హాజరై సన్మానించారు. అలాగే బైరి శ్రీనివాస్, వెలగపల్లి జాన్‌ల కార్యక్రమం ఓసీ–2లో జరిగగా మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద ఆర్యవైశ్యులు దరఖాస్తు చేసుకోండి

దమ్మపేట: విద్యా, వివాహ సంబంధిత విషయాల్లో ఆర్థిక సహాయం కోసం పేద ఆర్యవైశ్యులు దరఖాస్తు చేసుకోవాలని, ఆర్యవైశ్య విద్యా, వివాహ సహాయ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.దేవిప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన పేద ఆర్యవైశ్యులు ఈ నెల 2వ తేదీ నుంచి 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేద ఆర్యవైశ్యులకు సహాయం అందించడమే ఈ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు.

రూ.లక్ష సాయం

భద్రాచలంఅర్బన్: ఇటీవల నరాలకు సంబంధించిన సమస్యతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆదివాసీ సంఘం నాయకుడు సోందె వీరయ్యను గురువారం ఏటీఏ, ఏయస్పీ, ఏవీఎస్పీ బృందాలు పరామర్శించాయి. వీరయ్య ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీరయ్యకు చికిత్స నిమిత్తం రూ.1,25,000లను వీరయ్య కుటుంబానికి అందించారు. భవిష్యత్తులో చికిత్సకు అవసరమైన నిధులను కూడా అందిస్తామని భరోసా కల్పించారు. సోందె వీరయ్యను పరామర్శించిన వారిలో కొర్స వెంకటేశ్వరరావు, ఏటీఏ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు, ఏటీఏ రాష్ట్ర కోశాధికారి సోయం హనుమంతరావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు, ఏఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూప నాగేశ్వరరావు, పాంద్రు హేమ సుందర్ తదితరులు ఉన్నారు.

గాయత్రి మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే


అన్నదాన కార్యక్రమంలో భక్తులకు వడ్డిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట: గురు పౌర్ణమి పండుగను పురస్కరించుకుని, మండల కేంద్రంలోని శ్రీగాయత్రి ఆశ్రమంలో గాయత్రీ మాతను అంతరాలయంలో స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దర్శించుకున్నారు. గురువారం ఆలయ పూజారి మూర్తిజీ అమ్మవారికి నిర్వహించిన రుద్ర పారాయణం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం మర్యాదపూర్వకంగా ఆలయ పూజరి శాలువాతో సత్కరించారు. పండుగ సందర్భంగా కుల,వర్గ విభేదాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరికీ అంతరాలయ దర్శనం కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెలే పాల్గొని, భక్తులకు వడ్డన చేశారు. అంతకుముందుగా తాటిసుబ్బన్నగూడెం గ్రామంలోని నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి

అన్నపురెడ్డిపల్లి: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ నియోజవర్గ నాయకులు జారే ఆదినారాయణ అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికి కేటాయించిన నియోజవర్గంలో పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానన్నారు. వర్గ విభేదాలకు తావులేకుండా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయబడిన ఆ పార్టీ నాయకుడు సుభానిని పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు వనమా గాంధీ, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, బోజ్యానాయక్, సర్పంచ్ బోడా పద్మ, ఉప సర్పంచ్ పర్సా వెంకటేశ్వర్లు, నరసింహారావు, రాము, లక్ష్మారెడ్డి, నాగేశ్వరరావు,రమణ, హనుమంతరావు, పూర్ణ, వేణు, లాలు తదితరులు పాల్గొన్నారు.

అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనురాగానికి చిహ్నమైన రాఖీపౌర్ణమి పర్వదినాన్ని గురువారం అన్నిచోట్ల ఘనంగా జరుపుకున్నారు. ఆడపడుచులు, బాలికలు తమ సోదరులకు రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించారు. సోదరులు తమకు తోచిన బహుమతులను అందించారు. తోబుట్టువులతో ఆనందంగా గడిపారు. అన్నా తమ్ముళ్లు ఎంతో సంతోషంగా ఉండాలని కోరుకోగా అక్కాచెల్లెళ్లు కూడా నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. అనేకచోట్ల విద్యార్థులు పలువురికి రాఖీలు కట్టారు. రాఖీ సందర్భంగా మహిళల రాకతో గ్రామాల్లో సందడి నెలకొంది.

– సాక్షి నెట్‌వర్క్


చర్ల: విద్యార్థినులతో రాఖీలు కట్టించుకున్న సీఆర్‌పీఎఫ్ అధికారులు


మణుగూరురూరల్: ఎమ్మెల్యే రేగాకు రాఖీ కడుతున్న సోదరి


అశ్వాపురం: మాజీ ఎంపీ శ్రీనివాసరెడ్డికి రాఖీ కడుతున్న అశ్వాపురం ఎంపీపీ సుజాత


ములకలపల్లి: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాఖీ కడుతున్న విద్యార్థినులు


అశ్వారావుపేటరూరల్: తమ్ముళ్లకు రాఖీ కడుతున్న అక్కలు


అన్నపురెడ్డిపల్లి: సోదరులకు రాఖీలు కడుతున్న చిన్నారి


మణుగూరురూరల్: మాజీ ఎమ్మెల్యే పాయంకు రాఖీ కడుతున్న సోదరిమణులు


దుమ్ముగూడెం: చిన్ని చెల్లిని ఆశీర్వదిస్తున్న అన్నయ్య


కరకగూడెం: తమ్ముడికి రాఖీ కడుతూ..


మణుగూరురూరల్: చిన్నారులతో కలిసి తహసీల్దార్‌కు రాఖీ కడుతున్న సీడీపీఓ


చంద్రుగొండ: తిప్పనపల్లిలో సోదరులకు రాఖీ కడుతున్న బాలిక


భద్రాచలంఅర్బన్: భద్రాచలంలో తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క

ముఖ్యమంత్రికి పోస్టుకార్డులు

భద్రాచలంఅర్బన్: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) పిలుపులో భాగంగా కేజీబీవీ సిబ్బంది, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు తాము పనిచేస్తున్న విద్యారంగ, ఉపాధ్యాయుల, సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం పోస్ట్ కార్డులు రాసి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు పోస్ట్ చేస్తున్నట్లు టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.రాజు, రాష్ట్ర నాయకులు ఎం.రామాచారిలు తెలిపారు. కనీస మూల వేతనాలు చెల్లింపు, ఉద్యోగ భద్రత, అన్ని రకాల సెలవుల మంజూరు, హెల్త్ కార్డుల జారీ, స్పెషల్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కారం, విద్యార్థులకు అన్ని రకాల వసతి సౌకర్యాలు తదితర డిమాండ్లను పోస్టు కార్డుల్లో పొందుపరిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పోస్టుకార్డును చూపిస్తున్న ఉపాధ్యాయులు

స్పందనకు కన్నీటి వీడ్కోలు..

కరకగూడెం: డెంగీ జ్వరంతో బాధపడుతూ మండల కేంద్రానికి చెందిన తిప్పని శ్రీను కుమార్తె, ఇంటర్ విద్యార్థి స్పందన(17) బుధవారం మృతిచెందగా.. ఆమె అంత్యక్రియలను గురువారం నిర్వహించారు. చదువుల్లో ప్రతిభ, అందరితో కలుపుగోలుగా ఉండే స్పందనను తలుచుకుంటూ ఆమె కుటుంబీకులు, తోటి విద్యార్థులు, స్నేహితులు, కన్నీటి వీడ్కోలు పలికారు. ఆమె అంతిమయాత్రలో పలు పార్టీల రాజకీయ నాయకులు, పలు శాఖల అధికారులు నివాళ్లర్పించారు. కాగా స్పందన హఠాణ్మరణంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.


కరకగూడెం: బాలిక తండ్రిని ఓదారుస్తున్న మాజీ ఎమ్మెల్యే పాయం

బీడు భూములుగా ఆయకట్టు


మట్టి, పిచ్చి మొక్కలతో పూడుకుపోయిన కాలువ

చంద్రుగొండ: మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన బెండాలపాడులోని ముత్యాలమ్మ చెరువు కాలువలు సమస్యల వలయంలో ఉన్నాయి. దీంతో ఆయకట్టు పంటపొలాలకు నీళ్లందడం లేదు. సుమారు 200 ఎకరాలకు సాగు నీరందించాల్సిన ఈ చెరువు ప్రస్తుతం 50 ఎకరాలకు కూడా నీరందించలేని పరిస్థితిలో ఉంది. బెండాలపాడుతోపాటు గుర్రాయిగూడెం, బాలికుంట, చంద్రుగొండ రెవెన్యూ పరిధిలోని పంటపొలాలకు సాగు నీరందించాలనే లక్ష్యంతో ఈ చెరువు నిర్మాణం చేశారు. అయితే నిర్మాణ దశలోనే సాంకేతిక లోపాల కారణంగా లక్ష్యం నెరవేరలేదు.

సమస్యలివే..

ప్రధానంగా ఈ చెరువు కింది గిరిజన, ఆదివాసీ రైతుల భూములే ఉన్నాయి. ప్రస్తుతం కుడి, ఎడమ కాలువల్లో పూడిక పేరుకుపోయింది. పిచ్చి మొక్కలు పెరగిపోయాయి. దీంతో నీళ్లు ముందుకు పారడం లేదు. రైతులకు నిళ్లందడం లేదు. నీటి పారుదల శాఖాధికారులు సత్వర చర్యలు తీసుకోని పక్షంలో తమ పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. అవసరమైన చోట్ల మరమ్మతులు చేయాల్సి ఉంది.

'సీతారామ'తోనూ తంటా..

ముత్యాలమ్మ చెరువు ఆయకట్టు కిందిభాగం నుంచి సీతారామ కాలువ తీశారు. ఇది చెరువు కాలువకు అడ్డంగా వెళ్లింది. దీంతో సీతారామ కాలువ వరకే మత్యాలమ్మ చెరువు కాలువ నీరు వెళ్తోంది. అది దాటి పారడానికి వీలు లేదు. దీంతో కాలువ రెండో వైపు పంటపొలాలకు నీరు లేకుండా పోయింది. ప్రత్యామ్నాయం చూపకపోవడంతో ఆ పంటలు బీడుభూములుగా మారాయి.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

బూర్గంపాడు: సారపాకలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సారపాక మెయిన్ రోడ్‌లో మోటార్ సైకిల్‌పై వస్తున్న తండ్రికొడుకులు రోడ్డుపై ఉన్న గోతిని తప్పించే క్రమంలో కిందపడిపోయారు. ఈ ఘటనలో వారిరువురికి గాయాలయ్యాయి. వారిని స్థానికులు భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల పూర్తి వివరాలు తెలియరాలేదు.

దళితబంధుతో వెలుగులు

అశ్వాపురం: దళితబంధు పథకంతో సీఎం కేసీఆర్ దళితుల జీవితాల్లో వెలుగులు నింపారని మాల మహానాడు సంఘం జిల్లా కార్యదర్శి కాలువ సంసోన్, సహాయ కార్యదర్శి మేకల భాస్కర్ అన్నారు. మణుగూరులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావును సంసోన్, భాస్కర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో పినపాక నియోజకవర్గంలో మూడోసారి రేగా కాంతారావు గెలుస్తారని రేగా గెలుపునకు మద్దతు తెలుపుతామన్నారు.

తహసీల్దార్‌కు వినతి

చంద్రుగొండ: మీ సేవా నిర్వహకులు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహకుల సంఘం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ సాదియాసుల్తానకు వినతిపత్రం అందించారు. 2018 ఏడాది సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ నేటి వరకు కార్యరూపం దాల్చలేదన్నారు. పెరిగిన పనిభారం, ఆర్థికభారం నేపథ్యంలో తమకు న్యాయం చేయాలని కోరారు.

రెగ్యులర్ చేయాలి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం రాష్ట్రవ్యాప్తంగా రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని గత 16 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్రపటాలకు భద్రాచల పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండో ఏఎన్ఎంలు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి బల్లా సాయికుమార్, సారిక, బల నాగమ్మ, వీరభద్రమ్మ, సమ్మక్క, స్వరాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, స్వాతి, పూర్ణ, పద్మ, ముత్తమ్మ, శ్యామల, భూలక్ష్మి, భద్రమ్మ, సరస్వతి, విజయ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

మణుగూరురూరల్: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి బాంబ వరకు రూ.8కోట్ల ఎస్‌డీఎఫ్ నిధుల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ, సెంట్రల్ డివైడింగ్, సెంట్రల్ లైటింగ్ పనులకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పినపాక నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కారం విజయకుమారి, జెడ్పీటీసీ పోశం నరసింహారావు, బీఆర్‌ఎస్ నాయకులు ముత్యంబాబు, అడపా అప్పారావు, నవీన్, యాదగిరిగౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు, అనారోగ్యాలకు గురై వైద్యచికిత్సలకు ఆర్థిక ఇబ్బందులు పడే మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలానికి చెందిన కె.సావిత్రికి రూ.34,500, ఎస్.నాగేంద్రబాబుకు రూ.30వేలు, కె.కీర్తికి రూ.5వేల చొప్పున ముఖ్యమంత్రి సహయనిధి నుంచి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం రేగా కాంతారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ముత్యంబాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కాగా, మణుగూరు క్యాంప్ కార్యాలయంలో విప్ రేగా కాంతారావు సమక్షంలో పినపాక మండలం సీతంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరముష్టి మురళి, కంపెర్ల బాబులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కాంతారావు వీరికి బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.


జేసీబీ నడుపుతున్న ఎమ్మెల్యే రేగా కాంతారావు

కరపత్రాలు ఆవిష్కరణ

కరపత్రాలను పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గురువారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి పోశం నరసింహారావు, టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వి.ప్రభాకర్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు ముత్యం బాబు, అడపా అప్పారావు, నవీన్, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా చేయాలి

దుమ్ముగూడెం: మండలంలోని సుబ్బారావు పేట పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో గిరిజన రైతులు వారి పొలాల్లో ఏర్పాటు చేసుకున్న బోర్‌లకు విద్యుత్ సరఫరా చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్ డిమాండ్ చేశారు. గురువారం సుబ్బారావుపేట పంచాయతీ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం సర్పంచ్ వర్సా చిన్నారావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు విద్యుత్ శాఖ అధికారులకు డీడీలు కట్టి నాలుగు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వలేదని, సాగునీరు లేక రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు మర్మం చంద్రయ్య, నాయకులు రామ్ శెట్టి, సొందే భద్రయ్య, తెల్లంరాంబాబు, సొందె లచ్చమ్మ, వార్సా వీరయ్య, వర్సా ముత్యాలు, తెల్లం వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకమిటీ చైర్మన్‌కు సన్మానం

భద్రాచలంఅర్బన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల భద్రాచలం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్‌గా లకావత్ వెంకటేశ్వర్లుని ఎంపిక చేసిన సందర్భంగా గ్రీన్ భద్రాద్రి సభ్యులు గురువారం శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. రైతులకు ఉపయోగపడే అధునాతన వ్యవసాయ పద్ధతులు, నూతన వంగడాలు, రైతులకు మరింత ప్రోత్సాహకరంగా అందించాలని అభిలాషించారు. కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షుడు బెల్లంకొండ రాంబాబు, కోశాధికారి విష్ణుమొలకల సుబ్రహమాణ్యం, మాజీ అధ్యక్షుడు పల్లింటి దేశప్ప, కామిశెట్టి కృష్ణార్జునరావు, తంగేటి కృష్ణ, పరిమి సోమ శేఖర్, బండారు తిలక్, గంగాధర విరయ్య తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకమిటీ చైర్మన్ లకావత్ వెంకటేశ్వర్లును సత్కరిస్తున్న సభ్యులు

గురుకుల పాఠశాలలో వైద్యశిబిరం


వైద్యపరీక్షలు చేస్తున్న శివకుమార్

మణుగూరురూరల్: మండలంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. వెద్యాధికారి శివకుమార్ విద్యార్థినులకు వైద్యపరీక్షలు చేసి నివారణ మందులను పంపిణీ చేశారు. అనంతరం వసతి గృహ పరిసరాలను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థినులు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. సీహెచ్‌ఓ వెంకటేశ్వరరావు, ఎస్‌యూఓ లింగ్యానాయక్, వైద్యసిబ్బంది రాంప్రసాద్, శ్రీకాంత్, హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు.

నత్తనడకన నిర్మాణ పనులు

- అసంపూర్తి పనులతో ప్రజల అవస్థలు
- స్పందించని అధికారులు


అసంపూర్తిగా ఉన్న డ్రైయినేజీ దాటుతున్న ప్రజలు


నిర్మాణంలో ఉన్న డ్రైయినేజీలో నిలిచిన మురుగు

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో రూ.కోటి నిధులతో మణుగూరు–కొత్తగూడెం ప్రధాన రహదారి వెంబడి నిర్మిస్తున్న డ్రైయినేజీ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. డ్రైయినేజీ పనులకు గత ఏడాది డిసెంబర్ 5న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు శంకుస్థాపన చేశారు. ఆరు నెలల తరువాత మే 30న డ్రైయినేజీ పనులు ప్రారంభించారు. ఆపై మూడు నెలలు గడిచినా డ్రైయినేజీ పనులు సాగుతూనే ఉన్నాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, ఆర్‌అండ్‌బీ అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పనులు అస్తవ్యస్తంగా నాసిరకంగా జరుగుతున్నాయన్న విమర్శలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. డ్రైయినేజీలో నీరు పూర్తిగా తొలగించకుండా కాంక్రీటు పనులు తూతూమంత్రంగా, నాణ్యతా లోపంతో నిర్మిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. దీనిపై స్థానికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు.

పట్టింపులేని తనం..

ప్రధాన రహదారి వెంబడి డ్రైయినేజీ నిర్మాణ పనులు ఒక పక్క పూర్తి అయ్యాక మరో పక్క చేపట్టాలని ప్రజలు, వ్యాపారులు కాంట్రాక్టర్‌కు, అధికారులకు విన్నవించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా రెండు ప్రక్కల నిర్మాణ పనులు ప్రారంభించారు. రెండు పనులూ అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇరువైపులా నిర్మాణ పనులతో అంతర్గత రహదారులకు వెళ్లే ప్రజలు, దుకాణాలకు వెళ్లే ప్రజలు, చిన్నారులు, వృద్ధులు కాలువ దాటలేక ఇబ్బంది పడుతున్నారు. డ్రైయినేజీ సైడ్‌వాల్‌పై పైకప్పు వేయకపోవడంతో దుకాణాలకు నిత్యం వచ్చే ప్రజలు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంతెనలపై అవస్థలు పడుతున్నారు. 15 రోజుల వ్యవధిలో కాలువలలో పడి ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. ప్రాణాపాయమూ పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పనులు అసంపూర్తిగా ఉండటంతో భారీ వర్షాలకు కాలువలు నీటితో నిండి మురుగు నిల్వ ఉంటోంది. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి డ్రైయినేజీ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, త్వరిత గతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారుల పర్యవేక్షణ లేదు



మొండికుంటలో ప్రధాన రహదారికి ఇరువైపులా జరుగుతున్న డ్రైయినేజీ పనులపై అధికారుల పర్యవేక్షణ లేదు. పనులు నాసిరకంగా ఇష్టారాజ్యంగా చేపడుతున్నారు. కాంక్రీటు పనుల్లో నాణ్యత లేకుండా చేస్తున్నారు. డ్రైయినేజీ అంతర్భాగంలో నీరు తీసేయకుండా కాంక్రీటు వేస్తున్నారు. సైడ్ గోడలు నాణ్యతతో నిర్మించడం లేదు. పనులను అధికారులు పర్యవేక్షించి నాణ్యతతో జరిగేలా చూడాలి.

– సురకంటి ప్రభాకర్‌రెడ్డి, మొండికుంట